NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2009

# TELUGU HOME LANGUAGE: PAPER II

Time: 2½ hours | 80 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This question paper consists of 14 pages.
2. Read the instructions to each question carefully.
3. Answer all questions.
4. All answers must be written in Telugu.

---

IEB Copyright © 2009

## SECTION A

### పద్యములు

1\.

**చూడిన పద్యం**

1.1 క్రింది ఇచ్చిన **ఏ రెండు** పద్యములకయినా చిన్న వ్యాసాములు వ్రాయండి. మీ వ్యాసములో ఆ పద్యమును వ్రాసిన వారు/శతకం, ఆ పద్యము యొక్క అర్థం మరియు ఆ పద్యములో నీతి ఉండాలి. మీరు ఏ పద్యముపై వ్యాసము వ్రాస్తున్నారో ఆ పద్యము యొక్క **మొదటి లైను** పైన హెడ్డింగా వ్రాయండి.

1.1.1
నీవే తల్లివి తండ్రివి
నీవే నా తోడు నీడ నీవే సఖుడౌ
నీవే గురుడవు దైవము
నీవే నా పతియు గతియు నిజముగ, కృష్ణా!

1.1.2
ధనపతి సఖుడై యుండియు
ఎనయంగా శివుడు భిక్ష మెత్తగ వలసెన్;
తనవారి కెంత కలిగిన
తన భాగ్యమె తనకుఁగాక తథ్యము సుమతీ!

1.1.3
నిక్కమైన మంచి నీల మొక్కటి చాలు
తళుకు బెళుకు రాలు తట్టెడేల!
కులము నుద్ధరించు కొడు కొక్కడే చాలు
విశ్వదాభిరామ! వినుర, వేమ!

(2 × 10 = 20)

IEB Copyright © 2009

2. చూడని పద్యం

ఈ క్రింది పద్యమును చదివి ప్రశ్నలకు జవాబులు వ్రాయండి :

## మఱ్ఱి విత్తనం

కాకి మఱ్ఱి పండు తెచ్చి
తాటి చెట్టు మీది కొచ్చి
కాళ్ళ మధ్య నొక్కిపట్టి
ఆరగింపు మొదలు పెట్టె.

అంత ఒక్క మఱ్ఱి గింజ
ఆ మట్టల మధ్య రాలె
అంత చిన్న విత్తు చూచి
ఆహాహాయని నవ్వె తాడి.

గాలిలోని ధూళికన్న
కంటిలోని నలుసుకన్న
కఱ్ఱి ఆవగింజకన్న
మఱ్ఱి గింజ చాల చిన్న.

నా కాయలు ముంతెడేసి
నా గింజలు పట్టెడేసి
నా విత్తులు కాయలు రాలిపడ్డ
నలిగిపోవు నక్క నడ్డి.

ఇనుపగుళ్ళవంటి గట్టి
నాకాయల భయంపుట్టి
నరులు నన్ను చేరరారు
నా నీడను నిదురపోరు.

ఇంత చిన్న గింజ నుంచి
ఎంత మొక్క ఎదిగివచ్చు ?
బెత్తెడేమొ, జానెడేమొ
మహా అయితె మూరెడేమొ.

తనపక్కని నిలిచియున్న
ఆకాశమునంటుచున్న
నన్ను చూచి అంత చిన్న
మొక్క ఎంత భయపడునో !

తాళ వృక్ష మీ తీరున
చాలసేపు తనివి తీర
జాలిపడియె – నవ్వుకొనియె
రకరకాల వగలుపోయె.

బొంత కాకి ఎగిరిపోయె
కొన్నినాళ్ళు గడచిపోయె
మఱ్ఱి విత్తనమ్ము మాట
మరచిపోయె తాటిచెట్టు.

వానలు పడి తాటి మీది
వట బీజము మోసులెత్తె
చిట్టిపొట్టి నూగువేళ్ళు
పట్టుకొరకు పాకులాడె.

గిర్రున నేడాది తిరిగె
మఱ్ఱి మొక్క మూరెడాయె
దాని వేళ్ళు తాటిచెట్టు
కంఠానికి ఉచ్చులాయె.

తాటి మాను మీద మఱ్ఱి
తాపడమైనట్లు పెరిగె
వామనమూర్తి విధమ్మున
వటము తాటినాక్రమించె.

2.1 ఈ క్రింది వాక్యాలోని ఖాళీలను పాఠంలోని పదాలతో పూర్తిచేయించండి.

2.1.1 కాకి మఱ్ఱి పండును ______ నొక్కి పట్టింది.

2.1.2 మఱ్ఱిగింజ ఆ ______ మధ్య రాలె.

2.1.3 బెత్తెడేమో జానెడేమో ______ మూరెడేమొ.

2.1.4 తాడికాయల భయానికి ______ నన్ను చేరరారు.

2.1.5 చిట్టిపొట్టి ______ కొరకు పాకులాడె. (5)

IEB Copyright © 2009

2.2 ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయించండి.

2.2.1 ఎవరికి సూర్యదర్శన ప్రాప్తం కాలేదు ?

2.2.2 సూర్యదర్శనం కాకపోతే ఏమవుతుంది ?

2.2.3 గర్వాంధుడు తుట్టతుదకు ఏమవుతాడు ?

2.2.4 దొడ్డవారిని అపహాసిస్తే ఏమవుతుంది ?

2.2.5 దొడ్డవారంటే ఎవరు ? (5)

**[10]**

**30 marks**

## SECTION B

# నవల

( ఈ క్రింది నవలల నుండి ఏదైనా **ఒక నవల గురించి** వ్రాయండి ).

1. ఈ క్రింది ఇచ్చిన పేరా " కష్ట నష్టాలు " లోనిది. అది చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

## కష్ట నష్టాలు

రామనాథం ఆ ఊళ్ళో మోతుబరి రైతు. అతని ఏకైక పుత్రుడు సోమనాథం. అతడు పెద్ద చదువులు చదివి ఇంటికి తిరిగి వచ్చాడు. తాను చేస్తున్న వ్యవసాయం తన కొడుక్కి అప్పగించి తాను విశ్రాంతి తీసికొందామనుకొన్నాడు రామనాథం.



కాని సోమనాథానికి వ్యవసాయం చేయాలని లేదు. అతడు తన తండ్రితో " వ్యవసాయం అంతగా లాభసాటి కాదు. కష్టపడినందుకు తగిన ఫలితం ఉంటుందను కోవటానికి వీలులేదు. అతివృష్టి అనావృష్టి ఏర్పడి చేసిన శ్రమ అంతా బూడిదపాలు కావచ్చు " అన్నాడు.

కొడుకు మాటలకు నివ్వెరపోయి రామనాథం " అయితే ఏం చేయాలని నీ ఉద్దేశం ? ఆ విధంగానే చేయి " అని అన్నాడు.

IEB Copyright © 2009



సోమనాథం ఆ ఊళ్ళోనే లక్షలమీద వ్యాపారం చేస్తున్న ఓ ప్రముఖుణ్ణి కల్సికొని " ఏ విధమైన వ్యాపారం లాభసాటిగా ఉంటుందంటారు " అని అడిగాడు.

ఆ వ్యాపారి నిట్టూర్చి, " ఏం వ్యాపారం నాయనా ! చదువుకున్న వాడివి. చూస్తూ చూస్తూ ఈ రొంపిలో ఎందుకు దిగుతావు ? వ్యాపారం వెనుకటంత లాభసాటిగా ఉండటంలేదు. వ్యాపారస్థులు జాస్తి అయ్యారు. పోటీ హెచ్చింది. వ్యాపారం చేసేవాడికి సుఖం లేదు. శాంతి లేదు. " అన్నాడు.



వ్యాపారంలోని కష్టనష్టాలను గురించి వివరంగా విన్న తర్వాత సోమనాథానికి వ్యాపారంమీద విముఖత పుట్టింది. అతను అక్కడి నుండి నేరుగా నగరానికి వెళ్ళి అక్కడ ఒక పెద్ద ప్రభుత్వోద్యోగిని కల్సికొని తన విషయమంతా చెప్పి ఏదైనా ఒక ఉద్యోగం ఇప్పించమన్నాడు.

"ఎందుకు నాయనా ! కొలువు చేస్తానంటున్నావ్. ఉద్యోగం చేయడమంటే కత్తిమీద సామే ! యజమానికి ఆగ్రహం కల్గినా, అనుగ్రహం కల్గినా ప్రమాదమే. ఆత్మాభిమానం చంపుకొని నౌకరీ చేయాలి. ఎంతచేస్తే మాత్రం ఊరా ? పేరా ? చదువుకొన్నావ్, తెలివితేటలున్నాయ్. భూములున్నాయంటున్నావ్. నీ తెలివితేటలు వ్యవసాయంలో చూపావంటే నీవింత తిని పదిమందికి ఇంత కూడు పెట్టగలుగుతావు. ఈ ఉద్యోగాల బ్రతుకులు చాలీ చాలనివి. ఇంతా చేసి ఉద్యోగం దొరకాలంటే మాటలు కాదు."

ఆ ఉద్యోగి చెప్పిన మాటల్లో నిజం ఉందని సోమనాథానికి తోచింది. ఇంటికి తిరిగి వచ్చాడు. ముఖం వేలాడేసుకొని వచ్చిన కొడుకును చూచి రామనాథం విషయం తెల్సికొని ఇలా అన్నాడు.

" నీ వొక్క వ్యవసాయంలోనే కష్టనష్టాలున్నాయనుకొన్నావు నాయనా ! అది నీ తప్పు కాదు. నీకు వ్యవసాయం గురించి ఏమాత్రం అనుభవం ఉంది ? వాస్తవం ఏమంటే ఎక్కడ లాభమనేది ఉంటుందో అక్కడ కాస్తో-కూస్తో నష్టంకూడా ఉంటుంది. పూర్తి సుఖంతో కూడి అచ్చంగా లాభమే ఇచ్చే పని ఎక్కడా ఉండదు. జీవితంలో కష్టనష్టాలు అడుగడుగునా ఉంటాయి. మనిషికి కావాల్సింది దీక్షా, ఆత్మ స్థైర్యమూనూ. ఇవి ఉంటే ఎన్ని కష్టనష్టాలెదురైనా వాటిని ఎదుర్కొని జయించవచ్చు " అన్నాడు.



తండ్రి మాటలతో సోమనాథం మనస్సు కుదుటపడింది. అతను వ్యవసాయమే చేసి సమర్థుడనిపించుకొన్నాడు.

(శ్రీ గంగిశెట్టి శివకుమార్ గారి రచన)
(యథా రాజా తథా ప్రజా – బాలల అకాడమీ ప్రచురణ)

# ప్రశ్నలు

1.1 ఈ కింది పదాలకు అర్థాలు రాయించండి.

1.1.1 ఏకైక – ఒకే ఒక

1.1.2 అతివృష్టి – ఎక్కువ వానలు

1.1.3 నివ్వెరాపోవు – ఆశ్చర్యపడు

1.1.4 అనుగ్రహం – దయ

1.1.5 రొంపి – బురద (5)

1.2 ఈ కింది పదాలను సొంతవాక్యాల్లో రాయించండి.

1.2.1 అప్పగించు

1.2.2 లాభసాటి

1.2.3 నివ్వెరపోవు

1.2.4 పోటిపెచ్చు

1.2.5 బూడిదపాలు (5)

1.3 ఈ కింది ప్రశ్నలకు సమాధానాలు రాయించండి.

1.3.1 రామనాథం ఏం చేద్దామనుకున్నాడు ?

1.3.2 సోమనాథం తండ్రితో ఏమని చెప్పాడు?

1.3.3 సోమనాథానికి వ్యాపారి ఏం చెప్పాడు?

1.3.4 సోమనాథానికి ఉద్యోగి ఏం సలహా ఇచ్చాడు?

1.3.5 సోమనాథం మొదట ఏయే వృత్తులు లాభసాటిగా ఉంటాయను కొన్నాడు? (5 × 2 = 10)

1.4 ఈ కింది వాక్యాలలోని ఖాళీలను మీ పుస్తకంలోని పదాలతో పూర్తిచేయించండి.

1.4.1 రామనాథం ఆ ఊళ్ళో __________ రైతు.

1.4.2 రామనాథం __________ పుత్రుడు సోమనాథం.

1.4.3 కొడుకు మాటలకు రామనాథం __________.

1.4.4 వ్యాపారం చేసేవాడికి __________ లేదు.

1.4.5 ఉద్యోగాల బ్రతుకులు __________. (5)

**[25]**

IEB Copyright © 2009

లేక

2. మీరు చదివిన ఒక మంచి ప్రముఖ నవలను (తెలుగు నవల) మీ సొంత వాక్యములలో 1½ పేజీలకు మించకుండా వ్రాయండి.

**[25]**

**25 marks**

IEB Copyright © 2009

## SECTION C

### నాటకం

1. "పట్టుభంగ రాఘవము" నాటకంలో చిన్న సారాంశము కింది ఇచ్చాము. ఆ నాటకమునకు సంబంధించిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

### పట్టభంగ రాఘవము

నాటకము-పాత్రలు:—దశరథుఁడు, కైకేయి, రాముఁడు, లక్ష్మణుఁడు, సీత.

ప్రదేశము - కైకేయి అంతఃపురము

(కైకసొమ్ములన్నియుఁదీసి తలవిరియబోసికొని క్రిందపరుండియుండును.)

దశ:——(ప్రవేశించి కైకనుజూచి) ఆ! ఏమిది! పట్టుపఱుపులపై పండుకొనవలసిన కైకేయి ఈ కటిక నేలపై పండుకొనిన దేమి! ఈమె కోపమున కేమికారణమైయుండునో! అబ్బ! ముసలితనములో బెంగలు తప్పుటలేదు. (కైకను సమీపించి) కైకేయీ! కైకేయీ! ఏల నీకీ కోపము? నీవు నాముద్దులభార్యవు. కౌసల్యా సుమిత్రలయందుకంటె నీయందేనాకు ప్రేమమెండు. ఏలనీవిట్లు కోపముతో బఱుంటివి? నిన్నేమైన దిట్టితినా? నీవడిగినది కాదంటినా? కైకా! నావంక జూడుము. నీకేమి లోపము గలిగినదో చెప్పుము. అది యెట్టిదైనను నిముసములోఁ దీర్చెదను. నీకేమి కావలయునో కోరుము. కాదనక యిచ్చెదను.

కైక:——(చివాలున లేచి వెంట్రుకలు ముడిచి) నిజమేనా? నేనడిగినది కాదనక యిచ్చెదరా?

దశ:——ఇచ్చెదరాయని సందేహ మెందుకు? నే నెన్నడైన నీయనంటినా?

కైక:——నాథా! మునుపు నాకు రెండువరముల నిచ్చెదనంటిరి. జ్ఞప్తియున్నదా?

దశ:——(ఆలోచించి) అవును. మునుపు యుద్ధములో నీవు

IEB Copyright © 2009

నాకు సాయము చేసినపుడు నీకు రెండు వరముల నిచ్చెద
నంటిని. నిజమే.

కైక:—ఆ వరములను నాకుఁ గావలసినపుడు కోరెదనని నేను
చెప్పితినిగదా !

దశ:—నిజమే ! ఆ వరములను నీ వప్పుడు కోరలేదు.

కైక:—నాకిప్పు డా రెండువరములు గావలెను.

దశ:—సరే! కోరుము. అవశ్యమిచ్చెదను. ఈ మాత్రపుదాని
కింత కోపము గావలెనా ?

కైక:—కోపమందురా ? కోరినతరువాత గాదందు రేమో ?

దశ:—పిచ్చిదానా ? ఏల నీ కీ యనుమానము ? నిజముగ
నిచ్చెదనంటినిగదా !

కైక:—నేఁడీ పట్టణములో జరుగు సంబరమంతయు నేమిటి ?

దశ:—మఱేమియు లేదు. శ్రీరామచంద్రుని పట్టాభిషేక
మహోత్సవము.

కైక:—అదియా ! పట్టాభిషేకముహూర్త మెప్పుడు ?

దశ:—రేపు ప్రొద్దుపొడుపుననే. నిన్నుఁ బిలుచుకొనిపోవుటకే
యిప్పుడిటు వచ్చితిని.

కైక:—మంచిపని చేసితిరి. ఇంతవఱకు నాతో మాటమాత్ర
మైనను చెప్పలేదేమి ?

దశ:—నీ వేమి పరాయిదానవా, ముందుగా చెప్పుటకు ?
అదిగాక రాచకార్యములనుగూర్చి యాఁడువారితోఁ జెప్ప
టెందుకని యూరకుంటిని.

కైక:—అట్లయినఁ గౌసల్యా సుమిత్రలతో నేల జెప్పితిరి ?
వారు పెద్దరాణులనియా ?

IEB Copyright © 2009

దశ:—అబ్బ! ఈ సూదిపోటు మాటలతో నన్ను బాధింప
కుము కైకా! నీకుఁ గావలసిన యా రెండు వరము లేవో
కోరుము. ఇచ్చి నీ మెప్పువడసెదను.

కైక:—అట్లయిన వినుఁడు. మొదటి వరమునకు భరతుని
రాజుగాఁ జేయవలెను. రెండవ వరమునకు శ్రీరాముని
బదునాల్గేండ్లు వనవాసమునకుఁ బంపవలెను. తెలిసినదా!
ఇవియే నేను కోరు వరములు. కాదనక ఇండు.

దశ:—(అదరిపడి) ఆ! ఆ! కైకా! నన్నుఁ జంపితివి గదా!
నీకు మతిపోయినదా యేమి? నా రామునిఁ బదునాలు
గేండ్లు వనములకు బంపుమనుచుంటివి! ఎంతటి విపరీతపు
కోరిక! అయ్యో! నా రామునివిడిచి నేను బ్రతుకఁగలనా?
కైకా! ఈ వృద్ధుని జంపకుము. నీకు కోరినట్లు నీకుమారు
నకే రాజ్య మిచ్చెదను. నీ రెండవ వరము మార్చుకొని
నా రాముని నా యొద్దనే యుండనిమ్ము. నా రాముని నడవు
లకుఁ బంపుమని కోరుట నీకుఁదగదు. మఱియొక వరమును
గోరుము. శ్రీరామునియందు నీకుమాత్రము ప్రేమలేదా!

కైక:—అదంతయు నాకుఁ దెలియదు. నేను కోరినవరములే
నాకుఁ గావలెను.

దశ:—(చాల కోపముతో) ఓసీ! పిశాచమా! అసత్యమున
కైన నొడిగట్టుదునుగాని నీవు కోరినవరము లియ్యను.
పొమ్ము; నీ మొగము చూడరాదు.

రాము:—(త్వరగాఁ బ్రవేశించి) తండ్రీ! నా మీఁదగల
ప్రేమచే నసృతదోషమునకుఁ బాల్పడరాదు. ఎన్నియాప
దలు వచ్చినను సత్యమును తప్పరాదు; (కైకవంక దిరిగి)

తల్లీ! మీ యుభయుల సంభాషణమును వింటిని; నాకేమియుఁ జెప్పనక్కఱ లేదు. తండ్రివాక్యమును బాలించుటయే కుమారుని ధర్మము. నీవుకోరిన ప్రకారమే నాతమ్మునకు రాజ్యమిచ్చి నేను కానలకుఁ బోయెదను.

కైక:—నాయనా! రామచంద్రా! నీవు బుద్ధిమంతుఁడవని నే నెఱుంగుదును.

ఆ. వె. కొడుకవన్న నీవె ♦ కొడుకవు, జనకుని
జిన్న సేయువానిఁ ♦ జెప్పనగునె?
తనయుఁ దండ్రిమాట ♦ దలదాల్చి యడవులఁ
దపసికులముఁ గాచి ♦ తరలిరమ్ము.

దశ:—(పట్టరాని దుఃఖముతో) హా! నాయనా! రామభద్రా! ఇది మానిసికాదు. క్రూరరాక్షసి. నీవీయయోధ్యానగరమంతయు వెంటబెట్టుకొని మఱియడవులకుఁ బొమ్ము; అడవులలోనే మహారాజువై యుండుము. ఏమియు లేని యీ పాడుపట్టణమునే యీ రక్కసినెత్తిని గట్టుకొననిమ్ము.

కైక:—అటులెన్నటికిని గారాదు. శ్రీరాముఁడు నారచీరెలు గట్టి మునివేషముతోనే కానలకుఁ బోవలయును. లేనిచో నాకీవరములే యక్కఱ లేదు.

రాము:—(చేతులుమోడ్చి) తల్లీ! కోపింపకుము; నీవుకోరినట్లే పోయెదను. అడవులలోనుండు నాకీసొమ్ములెందుకు? (తండ్రి వంకఁదిరిగి) తండ్రీ! ఇదియంతయు దేవునియాజ్ఞ. అట్లు గాకున్న నాయందు పేమగల తల్లియిట్లెన్నటికిని గోరి యుండదు. మీ రామెపై కోపింపకుఁడు.

2. "పోస్టాఫీసు" నాటకం గురించి వివరంగా 1½ నుండి 2- పేజీలకు మీ సొంత మాటలలో వ్రాయండి.

**[25]**

**25 marks**

**Total: 80 marks**

IEB Copyright © 2009